
1946
37
కర్
వారి
మంగళసూత్రం
(OR "EXCUSE ME")
చమ్రియా CTD రిలీస్
G.H.RAO

శ్రీ

ప్రభాకర్ ప్రొడక్షనువారి

# మంగళసూత్రము

# (EXCUSE ME)

డైరెక్టరు, ఫొటోగ్రాఫి — డి. యస్. కోట్నీస్

తారాగణము :

★

| | |
|---|---|
| ప్రభాకర్ | రాజ్యం |
| సుబ్బారావుచౌదరి | స్నేహలతాదేవి |
| ఎ. రామనాధశాస్త్రి | ఇందిర |
| కె. వి. సుబ్బారావు | కుమారి తులసి |
| ఎ. వి. కృష్ణమూర్తి | గంగారత్నం |
| కోటేశ్వరరావు | కృష్ణవేణి |
| నారాయణ | రాజేశ్వరి |
| సీతారామయ్య | కనకం |
| జింటాన్ | బాలసరస్వతి |

మొదలయినవారు.

# మంగళసూత్రం (EXCUSE ME)

## * కథాసంగ్రహం *

—)o(—

పంతులమ్మగా పనిచేస్తున్న లలిత తన వుద్యోగములోనించి తీసివేయబడి పై అధికార్లకు విన్నవించుకోడానికి మద్రాసుకు పయనమయి రైలులో వెళ్ళుతుంది, అదే సమయానికి అదే రైల్లో మద్రాసుకే తనకు క్రొత్తగా లభించిన ఇన్సూరెన్సు కంపెనీలో వుద్యోగాన్ని స్వీకరించడానికి వస్తున్నాడు మనోహర్,

మద్రాసులో క్రొత్తగా దిగిన వీరిద్దరికి యిల్లు దొరకడమనేది గగనకుసుమమయిపోయినది. యుద్ధకాలపు ఆ గడ్డురోజుల్లో వారిద్దరు యిల్లు లభించక తిరిగితిరిగి, అలసి త్యాగరాయనగరులో చివరకు ఒక అరుగుమీద నిద్రపోతారు ఇలా యిల్లు వెదకడంలోనే వారి తాత్కాలిక పరిచయం కొంచెం స్నేహంగా మారుతుంది.

ఇంతలో వారి అదృష్టంకొద్దీ త్యాగరాయనగరులో ఒక యిల్లు ఖాళీగావుందని తెలుసుకొని, అంతులేని ఆనందాన్ని పొందుతారు. కాని మరొక చిక్కుసమస్యను, తీరని క్లిష్టపరిస్థితిని వారెదుర్కొనాల్సి వచ్చింది. ఆ యిల్లు ఒక కుటుంబీకునకే లభ్యమౌతుంది, భార్యాభర్తలని అంటూ చెప్పుకోడానికి మొదట వెనుదీసినా, అవసరంకొద్దీ నటనగా వుందామని వప్పుకుంటూ ఆ యింట్లో ప్రవేశిస్తారు.

భార్యాభర్తలనుకుంటూ చేరడంవల్ల వారు నిజంగా భార్యాభర్తలు పడాల్సి వచ్చిన కష్టాలన్నీ పడతారు, చివరకు గౌరవ మర్యాదలను నిలబెట్టడానికి లలిత మెళ్ళో మంగళసూత్రాన్నికూడా కడతాడు మనోహర్. ఇలా వారి ప్రేమ, తగవులలో, నగవులతో దినదినం వృద్ధిపొందుతూయుంటుంది,

లలితకు కావలసిన విద్యాలయాధికారి వూరినుండి వస్తాడు. కాని కోల్పోయిన వుద్యోగాన్ని తిరిగి పొందలేకపోయింది, మనోహర్‌కు ఈ వార్త తెలిసి తాను విచార హృదయంతో స్వగ్రామానికి బయలుదేరుతుంది,

ఇటువంటి క్లిష్టపరిస్థితులలో లలితయొక్క శ్రావ్యమైన సంగీతాన్ని విన్న ఆ యింటి యజమాని ఆమెకు సినిమాలో వుద్యోగం యిప్పించడానికి తన స్నేహితుడయిన డైరెక్టరుతోసహా వస్తాడు, చలనచిత్ర కళాపరిశ్రమలో జరిగే అవమానాలను, అపచారాలను, తెలిసికొన్న లలిత యీ వుద్యోగాన్ని నిరాకరిస్తుంది, లలిత కుటుంబ వ్యవహారాలను తెలిసికొన్న మనోహర్ ఆమెకు యెంతో నచ్చచెప్పుతాడు. ఇలా అతని బలవంతంమీద వుద్యోగాన్ని స్వీకరించిన లలిత తన బసను మరో పెద్ద భవనంలోకి మార్చుకుంటుంది,

ఉన్నత పదవిని పొందిన లలిత, మనోహరుయొక్క సహాయం అవసరం లేదోమోనని వూహించింది. తాను మొదటిసారిగా షూటింగుకు వెళ్ళుతూ మనోహర్ కట్టిన మంగళసూత్రాన్ని క్రిందపెట్టి యింతటితో దీనిపనిసరి, అని అంటూ వెళ్ళిపోయింది. ఈ విపరీత సంఘటనం మనోహరుని కలవరపరచింది కలతపడ్డ మనస్సుతో లలితను విడనాడడానికి మనోహరు నిశ్చయించుకున్నాడు. ఇంతలో అకస్మాత్తుగా మనోహర్ చిరపరిచితుడయిన స్నేహితుణ్ని కలుసుకుంటాడు. అతనివల్లనే యిన్సూరెన్సు కంపెనీకి స్వస్తిచెప్పి ఫిలిం డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీలో చేరుతాడు,

తాను కర్ణాకర్ణిగ సినిమా పరిశ్రమను గురించి విన్న సంగతులను కళ్లారా చూస్తుంది లలిత. అప్పుడు లలితకు మనోహరుయొక్క వుదారస్వభావం, సత్ప్రవర్తన తేటతెల్లమౌతాయి. తానుచేసిన పనికి పరితపించి క్షమార్పణ కోరడానికి వేగంగా వస్తుంది లలిత. కాని అక్కడ మనోహరు లేకపోవడంవల్ల నిరాశ చెందుతుంది. అతనికోసం వెదకివెదకి నిస్పృహ చెందుతుంది.

ఇంతలో జబ్బుగాయున్న లలిత తండ్రి, తల్లి వస్తారు. తాను సంపాదించిన ధనంతో తండ్రి వ్యాధి నయంచేయిస్తుంది, కాని లలితతండ్రికి కుమార్తె బహిరంగంగా అందరితో వ్యవహరించడం యిష్టంలేదు.

లలిత నటించే చిత్రానికి మనోహరు స్నేహితుడు అసిస్టెంటుడైరెక్టరు. ఇతని ద్వారా లలితకు మనోహరు అంటే చాలాయిష్టముందని వింటాడు. మనోహరు వెంటనే ఉప్పొంగిపోయే వూహలతో, పరవళ్లు త్రొక్కే ఆనందంతో లలిత యింటికి వెళ్ళుతాడు మనోహర్ అదేవేళకు అసిస్టెంటు డైరెక్టరింటికి అల్పాహారవిందుకు వెళ్ళుతుంది లలిత. లలిత లేనిసమయంలో వచ్చిన మనోహర్‌కు లలిత తండ్రివల్ల అవమానం జరుగుతుంది. వెంటనే తిరిగి వెళ్ళిపోతాడు,

త్రోవలో మనోహరు తన యింటికి వచ్చాడని వింటుంది లలిత. గంపెడాశతో యింటికి వేగంగా వస్తుంది. కాని తన కళ్ళారా తన తండ్రి తాను ప్రేమపూర్వకంగా పదిలపరుచుకున్న మనోహరు ఫోటోను పగలగొట్టడం చూస్తుంది. ఆ కోపంతో, కలతచెందిన హృదయంతో, వెకిలి నవ్వులతో, తండ్రిని తూలనాడుతుంది. ఇలాంటి సమయంలో, డైరెక్టరు లలితకోసం వస్తాడు. ఆరోజుతో లలిత నటించే ఫిలిం పూర్తిఅవుతుందని చెప్తాడు. దిగులుచెందిన హృదయంతో లలిత వెళ్ళిపోతుంది.

లలితా మనోహరులు మరల కలసికొంటారా? వారి జీవితాలు యేమౌతాయి? వారి నిశ్చలమైన, నిర్మలమైన ప్రేమారాధనకు యేనాటికైనా ఫలితం పొందుతారా? వీటికి సమాధానం వెండి తెరమీద చూడండి?

—(o)—

# * పాటలు *

★

## బిచ్చగాండ్రు 1వ పాట

బిచ్చగాడు—1 తెల్లారిందోలే, చీకటిని చీల్చుకొని, వెలుగొచ్చినాది,
తూరుప్పునా తోచిందె తొగరు, మేలుకొని కునుకు తేరుకొని
అలరె జగము, లెండిలెండి కనుతెరవండిపుడే ॥తెల్లా॥
బిచ్చగాడు—2 నిందియాదె నెంద్రదై నిందితివీణా, అళయాదె, వందిడు
వాదెంధ్రుంనిల్లా ఎంద్రినిపునర్ యింద్రులతర్కి మగిళ
గా, నిదమగ, దమగరిసరిసా, రిసగరి మగపమగమ. దనినసాస్ప
పగరి సానిదని న, స్పస్పానిదప, దద్దాపగరి, గగ్గారిస,
బిచ్చగాడు—3 దునియామె హసేజానా, సబుకుహైవో దిను అనా
"యిన్లియే" కిస్నేన దిల్‌లగానా, కల్కాన హా టికానా,
కిస్నేన దిల్‌లగానా, కుచ్ పేటుభర్కె ఖానా, దునియా
మెమో జడానా, కుదుగర్జహై జవానా, ఖు కసహా
ఫసానా, ఖుదు గర్జహై జమానా॥

## భిక్షుకబాలిక 2 వ పాట

అందగోడే, బలే సోగ్గోడే
ఎందుకలా నవ్వుతావు
ఏ హౌతాదమ్మా, నీ కేమౌతాదే,

## లలిత, సరళ, మనోహర్ 3 వ పాట

లలిత— హాయిగా పాడవే కోయిలా,
హాయిగా తియ్యగా పాడవే కోయిలా ॥హా॥
మానసమలరారగా. మధుపూరితంబై
ప్రకృతీ పులకింపనాహా, కాకలీ స్వరకంపనముతో ।హా

సరళ— నీవు నేను, హాయిహాయిగా, పాడుకుందామా కోయిలా
ఈ వసంతసమయమూ మాత్రమే, నీ మనోజ్ఞగీతం
ఆ తరువాత వినలేము గాన, ఆటపాటాల తేలిపోదామా ॥హా॥
మనోహర్— వనప్రియాజీవనయిదంతా మధురగానముతో
నీవు నేనూ, గడుపుకుందామే, నీవు నేనూ గడుపుకొంటూ
కలసి మెలసి, పాడుకుందామే కోయిలా, పాడుకుందామే
పాటలో కరిగిపోదామే ॥హాయిగా॥

## సరళ 4 వ పాట

మామయ్యొచ్చేదే, మా మామయ్యొచ్చేదే
ఏమిటి తెచ్చేదే. యేమిటి తెచ్చేదె
పళ్ళు మిఠాయి తెచ్చేదే మా మామ
తారులాడేదే తళుక్కుమన్నాదే, పాటపాడేదే, మాటలాడేదే
పోదమన్నాదే ఎక్కడికి?
మా మామ నేను, కలసిమెలసి, పూలతోటలోనికి ॥మా॥
పువ్వులన్నీ నీ నవ్వులన్నాదే, నవ్వినాదే, పోనివ్వనన్నాదే
దారి కడ్డూవచ్చి నువ్వూనేనూ ఒక్కటన్నాదే ॥మామ॥

## లలిత 5 వ పాట

అలుకా పలుకావేరా, క్రిష్ణా నాపై అలుకా పలుకావేరా,
తొలగా నేల నను చూచి యీ లీల ॥అలుకా॥
నన్నూ విడువనంచు, ఎన్నో బాసలుచేసి,
చిన్నతనములోనె, అన్నమాటలపుడే మరచితివో! ॥అ॥

## సరళ 6 వ పాట

పగలంత తగవులా, రాత్రంత నగవులా,
బలేమంచి కాపురమే మీది, ఓ వదినా, ఓ వదినా,
పగలంతా మీ తగవులతొ తమాషా, రాత్రంత
మీ నగవులతో కులాసా, నగవైతే తగవేలా, తగవైతే
నగవేల, బలేమంచి కాపురమే మీది, ఓ వదినా, ఓ వదినా,



## లలిత 7 వ పాట

ఎలాగా, ననుచూడకలాగా, విడిపోద మెలాగా ॥ఎలాగా॥
అనురాగము వర్షింపకు నామీద యిలాగా ॥ఎ॥
ఇటువైపు నిరాశ, నీవైపునె ఆశ ఉయ్యాలలూపగా మదికుదుర
దెలాగా, కొరమాలినదానా, జగానా, ననుచూడ కలాగా,
విడిపోద మెలాగా ॥ఎలాగా॥
పూదేనెలోనదినా, ఎలతేటినిదానా, ప్రేమసుధాబంధమె
ప్రతిబంధకమాయె, పోషించి పోవలసినదె జన్మ మిలాగా,
అనురాగము వర్షింపకు నామీద యిలాగా ॥ఎలాగా॥

## లలిత 8 వ పాట

తెలవారె, తెలవారె, చీకటితీరె
యేమో లోకమే మారె,
చెదరిపోయినా ఆశలన్నీ చేరుకున్నాయీ
మదిలో తేలుకున్నాయీ, రాగరంజితమై
ప్రభాతం రమ్యమైతోచె ॥తెల॥
అస్తమాసమైసదా కా, అనుసరించేవారెవరో
మనుచువారెవరో, కోరికలు తీరాచరించీ,
ఆదరించే వారెవరో, ఆప్తులింకెవరో ॥తెల॥

## లలిత 9 వ పాట

ఎటులపోయేడో, తానిపుడేమైనాడో ॥ఎటు॥
నే చేసినా దోసముతో రోశనో జీవితమె ॥ఎటు॥
కొరమాలినదానా, వుపకృతి చేసినవానీ, మనసారగ ప్రేమించి
అలరించినవానీ సుఖదుఃఖములా బాసటయై నిలిచినవానీ,
పోనాడితీ, నొవ్వనాడితీ, కనుగానక లేకా, జ్ఞానములేకా ॥ఎటు॥

——(o)——

Distributors:
Chamria Talkie Distributors, Bezwada

వాసుదేవాప్రెస్, హైదరాబాదు.


కృష్ణవేణి
నటించిన
శోభనాచల
వారి
గొల్లభామ
డైరెక్టరు:- సి. పుల్లయ్య
చమ్రియా రిలీస్